సాక్షి
పశ్చిమగోదావరి
గురువారం । 4 । ఏప్రిల్ । 2024



పరిమితి మించితే చిక్కులే

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈసీ నిబంధనలకు లోబడి ఖర్చు చేయాల్సి ఉంటుంది. పరిమితికి మించి వ్యయం దాటితే చిక్కులు తప్పవు. 8లో ▸



వలంటీర్ల రాజీనామాలు

జిల్లాలో బుధవారం వందల మంది వలంటీర్లు రాజీనామా చేశారు. భీమవరంలో మున్సిపల్ కార్యాలయంలో తమ రాజీనామా పత్రాలు అందజేశారు. 8లో ▸

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ గురువారం (సాయంత్రం)	సహరి శుక్రవారం (ఉదయం)
భీమవరం	6.24	4.36
ఏలూరు	6.26	4.34

న్యూస్‌రీల్

ఉద్యాన వర్సిటీలో ప్రాంగణ ఎంపికలు



ఉద్యాన వర్సిటీలో ప్రాంగణ ఎంపికలకు హాజరైన విద్యార్థులు

తాడేపల్లిగూడెం: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీలో బుధవారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. బీఎస్సీ హార్టీకల్చర్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ కంపెనీ తరపున హెచ్ఆర్ అధికారులు రాత పరీక్ష నిర్వహించారు. 107 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంపికైన విద్యార్థులను ట్రెయినీగా చేర్చుకొని, తర్వాత శాశ్వత ఉద్యోగులుగా తీసుకుంటారు. ఇటీవల ఐటీసీ కంపెనీ తరుపున నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 59 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు



జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య

భీమవరం: ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జాయింట్ కలెక్టరు సీవీ ప్రవీణ్ ఆదిత్య ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య అధ్యక్షతన ధాన్యం కొనుగోలుపై జిల్లా స్థాయి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్‌లో పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. సాధారణ రకం క్వింటాకు రూ.2183, గ్రేడ్–ఏ రకం క్వింటా రూ.2203 ధర నిర్ణయించారన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు సాఫీగా జరిగేలా, రైతు భరోసా కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అందుబాటులోకి తేవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సరిపడా గోనె సంచులను మిల్లర్ల నుంచి ముందుగానే తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలోని రైసు మిల్లులకు కస్టోడీయన్ అధికారులను నియమించామని తెలిపారు. ధాన్యం తరలించడానికి 2,600 వాహనాలు సిద్ధం చేశామన్నారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ఏర్పాటుతో పాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. గతంలో ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలును విజయవంతమయ్యేలా చూడాలని జాయింటు కలెక్టరు ఆదేశించారు. సమావేశంలో సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాద్, డీఎస్‌ఓ ఎన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, కోపరేటివ్ అధికారి ఎం.నాగరాజు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మండుటెండలో పింఛన్ వెతలు

- టీడీపీ కుట్రతో మళ్లీ పాత కష్టాలు
- ఉదయం నుంచే సచివాలయాల్లో లబ్ధిదారుల పడిగాపులు
- ఎండకు తాళలేక వృద్ధులు, దివ్యాంగుల అవస్థలు
- తొలిరోజు 24 శాతం పంపిణీ





ఆకివీడు మండలం సిద్ధాపురం సచివాలయం వద్ద లబ్ధిదారుల ఎదురుచూపులు.. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలో పింఛన్లు అందజేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: టీడీపీ పచ్చ బ్యాచ్ కుట్రలతో పింఛన్లు అందుకోడానికి వృద్ధులు, దివ్యాంగులు తొలిరోజు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ చంద్రబాబు పాలన నాటి రోజులు వచ్చాయంటూ లబ్ధిదారులు వాపోయారు. వలంటీర్లను పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకోవడంతో రెండు రోజులు ఆలస్యంగా పింఛన్ల పంపిణీ మొదలైంది. బుధవారం మధ్యాహ్నం నుంచి సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వం సాయం అందించడం ప్రారంభించారు. మండుటెండలో సచివాలయాలకు వెళ్లి ప్రభుత్వసాయం తీసుకునేందుకు వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా గత ఐదేళ్లుగా లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్ సాయం అందిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. వలంటీర్ల సేవలకు వణికిన ప్రతిపక్ష నేత చంద్రబాబు తన అనుకూల వర్గం ద్వారా ఈసీకి ఫిర్యాదులు చేయించి పంపిణీ అడ్డుకున్నారు.

ఉదయం నుంచే పడిగాపులు

జిల్లాలో 2,34,884 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా ప్రభుత్వం వారికి రూ.68.92 కోట్ల సాయం అందజేస్తోంది. లబ్ధిదారుల్లో 55 శాతం మంది వృద్ధులు, 12 శాతం మంది దివ్యాంగులు ఉన్నారు. వితంతు పింఛన్ లబ్ధిదారులు 21 శాతం మంది, అభయహస్తం 3 శాతం, ఇతర కేటగిరీ లబ్ధిదారులు ఏడు శాతం ఉన్నారు. అనారోగ్యంతో మంచంపట్టిన సుమారు 4 వేల మందికి మాత్రమే ఇళ్ల వద్ద పింఛన్ల పంపిణీ చేయనున్నారు. మిగిలిన వారికి సచివాలయాల వద్ద అందజేసేందుకు ఏర్పాట్లు చేశారు. 3వ తేదీ నుంచి పింఛన్లు అందజేస్తారన్న ప్రచారం నేపథ్యంలో ఉదయాన్నే లబ్ధిదారులు సచివాలయాలకు చేరుకోవడం కనిపించింది. బ్యాంకుల నుంచి నగదు విత్‌డ్రాయల్ అనంతరం మధ్యాహ్నం నుంచి సచివాలయ ఉద్యోగులు పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. అంతవరకు లబ్ధిదారులు సచివాలయాల వద్ద ఎదురుచూస్తూ గడిపారు. కొన్ని చోట్ల సాయంత్రానికి కాని పంపిణీ మొదలవక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

తొలిరోజు 24 శాతం పంపిణీ : ప్రతీ నెల ఒకటో తేదీన వలంటీర్లు ఇళ్లకే వెళ్లి 90 శాతానికి పైగా పింఛన్లు అందించేవారు. తాజాగా సచివాలయాల వద్ద చేపట్టిన పాత పద్ధతిలో తొలిరోజు 24 శాతం అందజేశారు. 55,211 మంది లబ్ధిదారులకు రూ.16.7 కోట్లు అందజేశారు. సాయంత్రం 6 గంటల సమయానికి పాలకొల్లు టౌన్, నరసాపురం రూరల్, యలమంచిలి, వీరవాసరం, పాలకోడేరు, తణుకు, పెనుమంత్ర, కాళ్ల, మొగల్తూరు, తాడేపల్లిగూడెం, పెనుగొండ, పెంటపాడు, ఉండి, ఆకివీడు మండలాల్లో 20 శాతం లోపే పింఛన్ల పంపిణీ జరిగింది. అత్యధికంగా నరసాపురం అర్బన్‌లో 75 శాతం పంపిణీ చేయగా పాలకొల్లు రూరల్‌లో 65 శాతం, పోడూరులో 54 శాతం, తాడేపల్లిగూడెం అర్బన్‌లో 44 శాతం, గణపవరంలో 42 శాతం, భీమవరం అర్బన్‌లో 41 శాతం, ఇరగవరంలో 33 శాతం, అత్తిలిలో 27 శాతం, ఆచంటలో 25 శాతం పింఛన్లు అందజేశారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్టు డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.

వృద్ధులు, దివ్యాంగుల అవస్థలు

ప్రధానంగా వృద్ధులు, దివ్యాంగుల అవస్థలు వర్ణనాతీతం. సచివాలయానికి వెళ్లకుంటే పింఛన్ రాదన్న భయంతో మండుటెండలో అవస్థలు పడుతూనే కేంద్రాలకు చేరుకున్నారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులను వారి కుటుంబ సభ్యులు దగ్గరుండి ఆటోలు, మోటారు సైకిళ్లపై సచివాలయాలకు తీసుకువచ్చారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల ద్వారా ఇళ్ల వద్దనే సాయం అందించేవారని, ప్రతిపక్ష పార్టీల కుట్రతో ఇప్పుడు వలంటీర్లు లేక పాత కష్టాలు మొదలయ్యాయని వాపోతున్నారు.

తెల్లారకుండా ఇచ్చేవారు



జగన్‌బాబు గతంలో తెల్లారకుండానే పింఛను ఇంటి గుమ్మంలోకి పంపించేవాడు. ఇప్పుడు జగన్‌కు పూర్తి అధికారం లేకపోవడంతో సచివాలయానికి వచ్చి పింఛను తీసుకోవాలని తెలిసి వచ్చాను. తీరా జనం ఎక్కువగా ఉండడంతో లైన్‌లో నిలబడలేక ఇబ్బంది పడ్డాను. మళ్లీ ఇంటి గుమ్మంలోకి పింఛను వచ్చేలా చేయండి.

–ఐ.సూరమ్మ, పింఛనుదారు, తణుకు

బాధలు వర్ణనాతీతం



వలంటీర్లు ప్రతీ నెలా తెల్లవారు జామునే లేచి పింఛన్లు అందించేవారు. ఈ నెల సచివాలయాల వద్దకు వచ్చి పింఛన్లు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. వయస్సు పైబడిన వారు సచివాలయాలకు రాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఎవరూ లేని వృద్ధుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి.

– బత్తిరెడ్డి రామారావు, కుంచనపల్లి, తాడేపల్లిగూడెం మండలం

కష్టంగా ఉంది



గత 5 ఏళ్ల నుంచి ఇంటి వద్దే పింఛన్ తీసుకున్నాం. ఈ రోజు పంచాయతీ వద్దకు వచ్చి పొందడానికి ఇబ్బందిగా మారింది. లంకలకోడేరు ఆనుకుని సుమారు కిలోమీటరు పైగా దూరం ఉన్న సత్యనారాయణపురం నుంచి రావాలంటే వృద్ధులకు చాలా ఇబ్బంది. పూర్వం మాదిరిగానే వలంటీర్లతో పింఛన్లు ఇప్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– వాసా నాగమల్లయ్య, వృద్ధుడు, లంకలకోడేరు

పెత్తందారులతో జగన్ యుద్ధం

మంత్రి కారుమూరి



తణుకులో ఎన్నికల ప్రచారంలో మహిళకు కరపత్రాలు అందిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల పక్షపాతిగా పెత్తందార్లతో చేస్తున్న యుద్ధానికి పార్టీ శ్రేణులు, ప్రజలు మద్దతుగా నిలబడాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు ఇరగవరంలో కాలనీలో 12, 13 వార్డు నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాస్తూ పేదలను ఎండగట్టిన చంద్రబాబు నైజం పేదలకు అర్థమైందని వారిని కలుస్తూ సంక్షేమ పథకాలను గుర్తుచేయాల్సిన బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. టీడీపీకి ఓటేస్తే సంక్షేమానికి చరమగీతం పాడి, పెత్తందార్లకు దోచిపెడతారని ప్రజలకు తెలియచెప్పాలని చెప్పారు. ఎన్నికల అధికారుల చేతిలోకి అధికారం వెళ్లగానే చంద్రబాబు తన మార్కు రాజకీయాన్ని బయటకు తీసి ముందుగా వలంటీరు వ్యవస్థను అడ్డుకున్నారని తద్వారా పేదలను ఇబ్బందులకు గురిచేయడమే ఆయన ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి ఈ 58 నెలల కాలంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని, పింఛన్లను అందచేసి పేదలపక్షపాతిగా పేరుపొందారని, చంద్రబాబు మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ప్రతి గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటేయాల్సిందిగా కోరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పొట్ల సురేష్, సూరంపూడి కామేష్, నత్తా భాను, సామంతుల అప్పారావు, గోడి నాగబాబు, పిల్లి సూరిబాబు పాల్గొన్నారు.

ముందుచూపుతో అభివృద్ధి చేశాం

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



పండ్ల వ్యాపారులతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ముందుచూపుతో పట్టణాన్ని అభివృద్ధి చేసినందువల్లే ఇప్పుడు వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో చిల్లర పండ్ల వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పత్యాల భాస్కరరావు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ 2004లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో కేఎన్ రోడ్డును వెడల్పు చేశామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు రెండో ఓవర్ బ్రిడ్జి నిర్మించామన్నారు. రోడ్ల పక్కన వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ఎన్నికల్లో తనపై పోటీ చేస్తున్న ప్రత్యర్థి నేపథ్యాన్ని చూడాలని, ఐదేళ్ళు మున్సిపల్ చైర్మన్‌గా చేసిన అతను పట్టణానికి ఏం సాధించాడో చెప్పాలన్నారు. రౌడీయిజం, గుండాయిజం, సెటిల్‌మెంట్లు చేస్తున్నవారు, పేకాట క్లబ్ నిర్వాహకులు నేడు ఒకటయ్యారన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. న్యాయం చేయమని నమ్మి వచ్చిన వారి ఆస్తులను అక్రమంగా రాయించుకున్నారని విమర్శించారు. తాను వ్యాపారంలో స్థిరపడిన తరువాతే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనకు రాజకీయాల్లో డబ్బు సంపాదించాల్సిన అవసరం లేదన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే ప్రజలందరికీ సంక్షేమ అందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు వైఎస్సార్‌సీపీకి వేయాలన్నారు. పండ్ల వ్యాపారులు మంత్రి కొట్టుకు మద్దతు పలికారు. పత్యాల భాస్కరరావు మాట్లాడుతూ తమకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వాటిని పరిష్కరించి కొట్టు అండగా నిలిచారన్నారు. కరోనా సమయంలో మంత్రి అందించిన సహకారంతోనే తమ కుటుంబాలు ప్రాణాలతో ఉన్నాయన్నారు. సంయుక్త కార్యదర్శి బండి నర్సింహరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మార్నీడి బాబ్జి, కర్రి భాస్కరరావు, రెడ్డి సూరిబాబు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, చీకటిమిల్లి రంగరాజు, కర్రి సత్యనారాయణ, పాలపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి వల్లే చేరికలు



భీమవరంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న జనసేన నాయకులను ఆహ్వానిస్తున్న విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై అనేక మంది జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని వారికి ఎలాంటి అవసరం వచ్చినా నిత్యం వెన్నంటి ఉంటానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు స్థానిక క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష టీడీపీ, జనసేనలు వలంటీర్ వ్యవస్థపై కక్ష కట్టి చివరకు అవ్వాతాతలకు, దివ్యాంగులకు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేస్తేనే ఓటు వేయండి అడిగే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్ ఒక్కడేనని రాష్ట్రంలో పేదల సంక్షేమంతోపాటు అభివృద్ధి వైఎస్సార్‌సీపీ వల్లనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. భీమవరం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేశామని మరింత అభివృద్ధికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, మావుళ్లమ్మ దేవస్థానం చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల మద్దతు వైఎస్సార్‌సీపీకే

భీమవరం: వెనుకబడి తరగతులకు రాజ్యాధికారంలో 65 శాతానికిపైగా వాటా ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సురవరపు వెంకటాచార్యులు స్పష్టం చేశారు. బుధవారం భీమవరంలో నరసాపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 11 పార్లమెంట్ స్థానాలను బీసీలకు కేటాయించిన వైఎస్సార్‌సీపీకి ఇరవైకిపైగా బీసీ కుల సంఘాల మద్దతు ఉంటుందన్నారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలంతా రాజకీయాలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీ సంఘం నిరంతరం అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మన్నె నాగరాజు, వైఎస్సార్‌సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బాలం తులసీవెంకటేష్, బొక్కా శ్రీనివాస్, వీర మల్లికార్జునుడు, పెద్దపూడి దేవుడు, చింతపల్లి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో ఉమాబాలను కలసి మద్దతు తెలుపుతున్న బీసీ సంఘ నాయకులు

అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

భీమవరం (ప్రకాశం చౌక్): జిల్లాలోని అంబులెన్స్ వాహన నిర్వాహకులతో జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమామహేశ్వరరావు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రోగుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి వచ్చిందని, నిబంధనల ప్రకారం చార్జీలు వసూలు చేయాలని సూచించారు. చార్జీల పట్టిక ప్రతి వాహనంలో ఉండాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

భీమవరం: జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5 న రాష్ట్ర స్థాయి అండర్–17 బాలబాలికల చెస్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాదాసు కిషోర్ చెప్పారు. పట్టణంలోని అనసూయ చెస్ అకాడమీలో ఉదయం 9 గంటలకు ఎంపిక పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఇతర వివరాలకు 90632 24466 నెంబరులో సంప్రదించాలన్నారు.

ఉద్యోగానికి భరోసా.. పాలిటెక్నిక్

- పాలిటెక్నిక్ అర్హతతో పలు ఉద్యోగావకాశాలు
- ఈ నెల 27న పాలిసెట్ పరీక్ష
- ఉమ్మడి జిల్లాలో 4 ప్రభుత్వ, 13 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు



పాలిటెక్నిక్ విద్యార్థులు



నగరంలోని సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పదో తరగతి తరువాత ఏం చదవాలి.. వీలైనంత తొందరగా ఉద్యోగం సంపాదించాలనుకేవారికి పాలిటెక్నిక్ కోర్సులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. సాధారణంగా పదో తరగతి పూర్తయిన తరువాత ఇంటర్, అనంతరం బీ.టెక్, డిగ్రీ కోర్సులు చేయడం సాధారణం. అయితే డిగ్రీ పూర్తయ్యి ఉద్యోగం వచ్చేంత సమయం లేకపోవడంతో చాలామంది పాలిటెక్నిక్ కోర్సుల వైపు మొగ్గు చూపుతున్నారు.

'పది' వెంటనే సాంకేతిక విద్యలో ప్రవేశాలు


పదో తరగతి చదివిన వెంటనే సాంకేతిక విద్య చదవాలనుకునే వారికి పాలిటెక్నిక్ కోర్సు గొప్ప అవకాశం. పాలిటెక్నిక్‌లో ఏ కోర్సు చేసినా ఉద్యోగం, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తున్నాయి. ఇటీవలి వివిధ సంస్థలు నేరుగా కళాశాలలకు వెళ్లి పాలిటెక్నిక్ చివరి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులను తమ సంస్థలో ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఆయా కళాశాలల్లో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. పాలిసెట్‌లో మంచి ర్యాంకు సాధిస్తే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీటు లభించి తక్కువ ఖర్చుతో కోర్సు పూర్తి చేసే వెసులుబాటు ఉంటుంది.

ఈ నెల 5తో పాలిసెట్‌కు తుది గడువు

ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు పాలిసెట్ పరీక్ష రాయాల్సిందే. పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 5 వరకూ గడువు ఉంది. పరీక్ష ఈ నెల 27న ఎంపిక చేసిన కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఫలితాలను మే నెల 25న విడుదల చేస్తారు. జూన్ నాలుగో వారం నుంచి ప్రవేశాలకు కౌన్సిలింగ్ ప్రారంభిస్తారు. పరీక్షను 120 మార్కులకు నిర్వహిస్తారు. గణితం 50 మార్కులు, ఫిజిక్స్ 40, కెమిస్ట్రీ 30 మార్కులకు ఉంటుంది. పదో తరగతి సిలబస్ ఆధారంగానే పరీక్ష నిర్వహించడంతో విద్యార్థులకు పెద్దగా ఒత్తిడి ఉండదు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 100, ఓసీ, బీసీ విద్యార్థులు రూ. 400 చొప్పున పరీక్ష ఫీజుగా చెల్లించాలి. ఆన్‌లైన్‌లో పాలిసెట్ ఏపీ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలి. పరీక్ష అర్హతకు ప్రామాణికంగా 35 మార్కులు నిర్ణయించారు.

ఉమ్మడి జిల్లాలో 5,655 సీట్లు : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలకు సంబంధించి 17 కళాశాలలు ఉన్నాయి. ఏలూరు జిల్లాలో 3 ప్రభుత్వ, 5 ప్రైవేట్ కళాశాలలు, పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక ప్రభుత్వ, 8 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో వివిధ కోర్సులకు సంబంధించి మొత్తం 5,655 సీట్లు ఉన్నాయి. పాలిటెక్నిక్‌లో ప్రధానంగా కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్, కంప్యూటర్ కమ్యూనికేషన్ అండ్ నెట్‌వర్క్స్, క్లౌడ్ కంప్యూటింగ్, అప్లైడ్ ఎలక్ట్రానిక్స్ వంటి అత్యాధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

చిన్న వయసులోనే ఉద్యోగావకాశాలు



తక్కువ ఫీజులతో ప్రాథమిక స్థాయిలోనే సాంకేతిక విద్య లభించే కోర్సు పాలిటెక్నిక్. విద్యార్థుల భావి జీవితానికి బంగారు బాటలు వేసుకునే అవకాశం ఈ కోర్సు ద్వారా లభిస్తుంది. సకాలంలో కోర్సు పూర్తి చేస్తే చిన్న వయసులోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయి. కళాశాలల్లో నిర్వహించే జాబ్ మేళాలు, క్యాంపస్ ఇంటర్వ్యూల్లో పెద్ద పెద్ద సంస్థలు నైపుణ్యం ఉన్నవారిని ఎంపిక చేసుకుని ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులకు ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ, మెటీరియల్ అందిస్తున్నారు.

– అక్కినేని శివకుమార్, ప్రిన్సిపాల్, సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల

క్లుప్తంగా

లారీ ఢీకొని భార్యాభర్తల దుర్మరణం



జగన్నాథపురంలో ఘటనాస్థలం వద్ద కృష్ణవేణి మృతదేహం



మాధయ్యరెడ్డి, కృష్ణవేణి దంపతులు (ఫైల్)

పోడూరు : వివాహానికి హాజరై ద్విచక్ర వాహనంపై తిరిగి వెళుతుండగా లారీ ఢీకొనడంతో భార్యాభర్తలు దుర్మరణం చెందారు. వివరాలిలా ఉన్నాయి. పెనుగొండ మండలం కొతాలపర్రు గ్రామానికి చెందిన ఇసురు మాధయ్యరెడ్డి (50), కృష్ణవేణి దంపతులు ద్విచక్రవాహనంపై పాలకొల్లులో జరిగిన ఓ వివాహానికి ద్విచక్రవాహనంపై వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా జగన్నాథపురం రైస్‌మిల్లు సమీపంలో వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కృష్ణవేణి తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన మాధయ్యరెడ్డిని 108 వాహనంలో పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాధయ్యరెడ్డి కుటుంబం కొంతకాలం కిందటే పెనుగొండ మండలం కొతాలపర్రు గ్రామానికి వలసవచ్చారు. గ్రామంలో పాతప్లాస్టిక్ వ్యర్థాల నుంచి పైపులు తయారుచేసే కుటీర పరిశ్రమను నడుపుతున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె సంతానం. వీరికి ఇంకా వివాహాలు కాలేదు. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఎస్సై డి.రామ్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖర్చుపై లెక్క లేకపోతే చిక్కులే

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఇష్టం వచ్చినట్టు ఖర్చుపెడతామంటే కుదరదు. దానికి ఓ లెక్కుంది. అభ్యర్థులు చేసే వ్యయాన్ని ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రత్యేక బృందాలు డేగ కళ్లతో గమనిస్తూనే ఉంటాయి. ప్రస్తుత ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థికి రూ.95 లక్షలు, ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.40 లక్షల వరకు ఖర్చు చేసేందుకు ఎలక్షన్ కమిషన్ వెసులుబాటు ఇచ్చింది. ఈ పరిమితికి లోబడి అభ్యర్థులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పరిమితికి మించి ఎన్నికల వ్యయం దాటితే అభ్యర్థులకు చిక్కులు తప్పవు.

- అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై ఈసీ నిఘా
- ప్రత్యేక బృందాలతో పక్కాగా లెక్కింపు
- నామినేషన్ వేసిన రోజు నుంచి మొదలు
- అప్పటివరకు పార్టీ ఖాతాకే ఖర్చు జమ



సాక్షి, భీమవరం : సార్వత్రిక పోరులో నిలిచే అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ముమ్మరంగా ర్యాలీలు, ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రచారంలో ప్రతీది ఖర్చుతో కూడుకున్న పని కావడంతో అధికార యంత్రాంగం ఎన్నికల వ్యయాన్ని లెక్కించే పనిలో నిమగ్నమైంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి అభ్యర్థులు చేసే ఖర్చును పార్టీ ఖర్చుగా పరిగణిస్తారు. నామినేషన్ వేసిన రోజు నుంచి చేసే ప్రతి ఖర్చు వారి వ్యయ పరిమితిలోకి వస్తుంది. ఎంపీ అభ్యర్థికి రూ.95 లక్షలు, ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.40 లక్షల వరకు ఎన్నికల్లో ఖర్చు చేసుకోవచ్చు. ఈసీ నిర్ణయించిన ఈ పరిమితి మేరకు నామినేషన్‌కు ముందు రోజునే అభ్యర్థి జాతీయ బ్యాంకులో కొత్త అకౌంట్ ఓపెన్ చేసి ఆ మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. నామినేషన్ తర్వాత నుంచి ర్యాలీలు, సమావేశాలు, భోజనాలు, వాహనాలు, సౌండ్ సిస్టమ్, తదితర ఎన్నికల నిమిత్తం చేసే ఖర్చులన్నింటిని అభ్యర్థి అకౌంట్ నుంచి మాత్రమే చెల్లించాలి. వాటికి సంబంధించి బిల్లులు తప్పనిసరిగా భద్రపర్చుకోవాలి.

ప్రత్యేక బృందాల నిఘా

ఎన్నికల నిమిత్తం జిల్లాలో 137 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీటిలో 19 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు (ఎఫ్ఎస్‌టీ), 28 స్టాటిక్ సర్వెలైన్ టీమ్స్ (ఎస్ఎస్‌టీ), 24 మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ టీమ్స్ (ఎంసీసీ), 59 వీడియో సర్వెలైన్ టీమ్స్ (వీఎస్‌టీ), ఏడు వీడియో వ్యూయింగ్ టీం (వీవీటీ)లు ఉన్నాయి. ఈ బృందాలు ఎన్నికల నియమావళి సక్రమంగా అమలు జరిగేలా కృషి చేస్తాయి. అభ్యర్థులు చేసే వ్యయంపై వారికి తెలియకుండా నిఘా ఉంచుతాయి. ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ నిర్వహించినప్పుడు వీఎస్‌టీ వీడియో తీసి ఎన్ని ఆటోలు, కార్లు, మోటారు సైకిళ్లు ఎన్ని ఉన్నాయి, ఫ్లెక్సీలు, లౌడ్ స్పీకర్లుతో పాటు జెండాలు, కండువాలు, పోస్టర్లు, కరపత్రాలు తదితర ఎన్నికల సామగ్రి ఉన్నాయి, భోజనాల ఖర్చు ఎంత? తదితర అంశాలను పరిశీలించి జిల్లా కమిటీ విడుదల చేసిన స్టాండర్డ్ రేట్స్ చార్ట్ ప్రకారం ఖర్చును లెక్కిస్తారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల్లో ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్‌కు చేసే ఖర్చును అభ్యర్థుల ఎన్నికల వ్యయంలోకి తీసుకుంటారు.

మూడుసార్లు పరిశీలన

పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్కో అసిస్టెంట్ ఎలక్షన్ వ్యయ పరిశీలకులు, వారి కింద అకౌంటింగ్ టీంలు ఉంటాయి. జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీలకు గాను మొత్తం ఎనిమిది మంది అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులను నియమించారు. వీరు ఎప్పటికప్పుడు రికార్డులు నిర్వహిస్తారు. నామినేషన్ నుంచి ఎన్నికలు ముగిసేలోగా మూడుసార్లు తమ వద్ద ఉన్న వివరాలతో అభ్యర్థులు చూపిన వ్యయం వివరాలతో సరిపోల్చి చూస్తారు. అభ్యర్థులు వ్యయం తక్కువ చూపిస్తే తమ వద్ద ఉన్న ఆధారాలను వారికి చూపించి సరిచేయిస్తారు. ఎన్నికల ఫలితాలు వెల్లడించిన నాటి నుంచి నెలరోజుల్లోగా అభ్యర్థులు తమ పూర్తి ఖర్చుల తాలుకు వివరాలు, వాటి బిల్లులను అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. పరిమితికి మించి ఖర్చు చేసినా, బిల్లులు సక్రమంగా చూపించపోతే వారికి చిక్కులు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

12 సార్లు పెరిగిన ఎన్నికల వ్యయం

1952 నుంచి ఇప్పటివరకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈసీ 12 సార్లు ఎన్నికల వ్యయాన్ని పెంచుకుంటూ వచ్చింది. తొలి ఎన్నికల్లో వ్యయ పరిమితి రూ.లక్ష కాగా, 1957లో రూ.రెండు లక్షలు, 1962లో రూ.మూడు లక్షలు, 1971లో రూ.నాలుగు లక్షలు, 1975లో రూ.ఐదు లక్షలుగా ఉంది. 1984 ఎన్నికల్లో ఈ వ్యయం రెట్టింపై రూ.10 లక్షలకు చేరింది. 1991లో రూ.12 లక్షలు, 1999లో రూ.15 లక్షలు, 2004లో రూ.17 లక్షలు, 2009 ఎన్నికల్లో రూ.29 లక్షలకు చేరింది. 2014 ఎన్నికల్లో రూ.28 లక్షలు, 2019 ఎన్నికల్లో రూ.30 లక్షలుగా ఉన్న వ్యయ పరిమితిని ప్రస్తుత ఎన్నికలకు రూ.40 లక్షలకు పెంచింది. తొలి ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత వ్యయ పరిమితి 40 రెట్లు పెరిగింది.

కార్యకలాపాలన్నీ క్షుణ్ణంగా పరిశీలన



రాజకీయ పార్టీలకు సంబంధించి ప్రకటనలు, సమావేశాలు, ర్యాలీలను ప్రత్యేక బృందాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. అభ్యర్థులు ఈసీ మార్గదర్శకాలు మేరకు పరిమితికి లోబడి ఖర్చు చేయాలి. నోటిఫికేషన్ వచ్చే వరకు అభ్యర్థులు చేసే ఖర్చులను సంబంధిత పార్టీల ఖాతాలకు, అనంతరం వారి ఖాతాలకు జమచేయడం జరుగుతుంది.

– కె.సుమిత్‌కుమార్ గాంధీ, కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా

మద్దతు ధరకే ధాన్యం కొంటాం



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న జేడీఏ వెంకటేశ్వరరావు

గణపవరం: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గోనె సంచులు సిద్ధం చేశామని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు చెప్పారు. గణపవరం రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయాధికారి యర్రంశెట్టి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ధాన్యం కొనుగోలు అత్యంత పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని, మండలంలో ఏర్పాటు చేసిన 16 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈనెల 5వ తేదీ నుంచి కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాలన్నింటిలో అవసరమైన గోనె సంచులు సిద్ధంగా ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలులో ఎఫ్ఏక్యు ప్రమాణాలకు లోబడిధ్యాం కొనుగోలు చేస్తామన్నారు. మద్దతు ధర కన్నా బయటి మార్కెట్‌లో ఎక్కువ ధర లభిస్తే రైతులు బయట ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించామన్నారు. మద్దతు ధర కన్నా తక్కువకు కొనుగోలు చేస్తే రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు సిబ్బందికి పీపీసీ, ఏపీపీల వినియోగం, రిజిస్టర్ల నిర్వహణ, గోనె సంచుల రసీదులు, ధాన్యం తేమశాతం పరీక్ష తదితర విషయాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రాంబాబు, ఎంఎల్‌ఓ దాసు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొనసాగిన వలంటీర్ల రాజీనామాలు



భీమవరంలో మున్సిపల్ కార్యాలయం వద్ద రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరంలో పలు వార్డుల నుంచి దాదాపు 200 మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. భీమవరం మున్సిపల్ కార్యాలయానికి తరలివచ్చి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీవిద్యకు వార్డుల వారీగా వలంటీర్లు తమ రాజీనామా పత్రాలు అందజేశారు. అనంతరం పలువురు వలంటీర్లు మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ తమకు ప్రజలకు సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించారన్నారు. ఏ రోజు కూడా తాము రాజకీయాల గురించి తమకు కేటాయించిన 50 కుటుంబాలకు చెప్పలేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడంలో చిత్తశుద్ధితో పనిచేశామన్నారు. ఒక పక్క సంక్షేమ పథకాలు అందించడంతోపాటు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అవసరమైన పత్రాలను అందించడం కోసం మాత్రమే పనిచేశామన్నారు. కరోనా విపత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలని ధైర్యంగా బయటకు వచ్చి తమ వంతు సేవలు అందించామన్నారు. గత నాలుగున్నరేళ్లుగా తాము చేసిన సేవలు ప్రతిపక్షాలకు తెలిసినా నేడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలను చేస్తూ మమ్మల్ని ప్రజల నుంచి దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెలా పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందించే తమను ఈ నెల పెన్షన్ డబ్బులు రాలేదేంటని పలువురు అడుగుతుంటే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. వృద్ధులు పెన్షన్ కోసం సచివాలయాలకు వెళ్లి ఇబ్బందులు పడుతుంటే చాలా బాధగా ఉందన్నారు. వృద్ధులతో సంక్షేమ పథకాలు అందుకునే పేదవారితో రాజకీయాలు చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. ప్రజలకు సేవ చేసే వలంటీర్ వ్యవస్థపై రాజకీయ కుట్రలు చేయడం సమంజసం కాదన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వెల్లువలా చేరికలు



చిన్నంవారిపాలెంలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు

పెనుగొండ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం అమలుతో పాటు అన్ని వర్గాలకూ న్యాయం జరగడంతో ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం చిన్నంవారిపాలెంలో టీడీపీ నాయకులు భారీ స్థాయిలో శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పంచాయతీ మాజీ సభ్యుడు పలివెల రాముడు, జొన్నాడ స్వామి, వసంతాడ పిలిఫ్, సిర్రా శేఖర్, దిగుమర్తి సుధాకర్, అయినవిల్లి ఏడుకొండలు, చిట్టుగుళ్ల ప్రకాశం, కొడమంచిలి సునీల్, అయినవల్లి చిన నాగేశ్వరరావు, మల్లిపూడి చిట్టిబాబు, చెట్ల రవి, గంగోలు ఏసు, జుత్తిగ లక్ష్మణరావు, కొడమంచిలి మధుబాబు, జొన్నాడ శ్రీను, ప్రతిపాటి యోహన్, చెవ్వేటి వెంకటేశ్వరరావు, వసంతాడ చిరంజీవి, కొడమంచిలి శ్రీకాంత్, చుట్టుగుళ్ల కిషోర్, మహిళా నాయకులు పలివెల విజయలక్ష్మి, వసంతాడ కృష్ణవేణి, చుట్టుగుళ్ల కుమారి, మల్లిపూడి శ్యామ్సన్, వసంతాడ చిరంజీవి, చుట్టుగుళ్ల సుబ్బారావు, చుట్టుగుళ్ల మాధవి, పలివెల సంతమ్మ ఉన్నారు.

మాముడూరులో..

పెనుమంట్ర: మాముడూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ యువజన విభాగం నాయకుడు మామిడిశెట్టి రవి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ, జనసేన కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామంలో జరిగిన సమావేశంలో రవికి చెందిన అనుచరులు 60 మందికి పైగా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు, ఉమాబాల మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు



మాముడూరులో మామిడిశెట్టి రవికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గూడూరి ఉమాబాల

పోకడలకు విసుగు చెంది వైఎస్ జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో ఇతర పార్టీల నాయకులు చేరుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్టతకు కృషి చేసి వైఎస్ జగన్‌ను మరోసారి సీఎం చేయాలని కోరారు.

శృంగవృక్షంలో..

పాలకోడేరు : శృంగవృక్షం గ్రామంలోని చినపేటకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు వంద మంది సర్పంచ్ జంగం సూరిబాబు, ఎంపీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు సమక్షంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి పీవీఎల్ వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ జగనన్న పాలన మెచ్చి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారన్నారు. ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ జంగం సూరిబాబు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ కటిక శ్రీదేవి, ఉప సర్పంచ్ కలిదిండి ఆనందరాజు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మితులసి, సోడదాసి నరేష్, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డీఆర్ స్వర్ణలత, ఎంపీటీసీ సభ్యులు బళ్ల భారతి, మల్లుల సూర్యకళ, కాటూరి శాంత కుమారి, చాబత్తిన రవి, గునుపూడి పాండురంగారావు, బొక్కా రాంబాబు, సొసైటీ చైర్మన్ జుత్తిగ మాధవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాముడూరులో శ్రీరంగనాథరాజు, ఉమాబాల సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన కూటమి కార్యకర్తలు



శృంగవృక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలతో ఉండి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు

ఆచంట నియోజకవర్గంలో..



ఆచంటలో రాజీనామాలు చేస్తున్న వలంటీర్లు

పెనుగొండ: చంద్రబాబు మోసానికి, విమర్శలకు గురైన వలంటీర్ల రాజీనామాల పర్వం బుధవారం కొనసాగింది. ఆచంట నియోజకవర్గంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన రాజీనామాలు బుధవారం మరింత జోరు అందుకుంది. మంగళవారం 300 మందికి పైగా రాజీనామాలు చేయగా, బుధవారం సాయంత్రానికి ఈ సంఖ్య 800 దాటింది. ఆది నుంచి చంద్రబాబు తమపై విమర్శల దాడి చేస్తూనే ఉన్నారంటూ వలంటీర్లు దుయ్యబట్టారు. వలంటీర్లు గోనె సంచులు మోయాలంటూ చంద్రబాబు హేళన చేస్తే, వారి దత్త పుత్రుడు పవన్ కల్యాణ్ ఏకంగా డేటా చోరీ, హ్యూమన్ స్మగ్లింగ్ అంటూ తీవ్ర ఆరోపణలు చేసి తీవ్ర క్షోభకు గురిచేశారన్నారు. అంతే గాకుండా, ఎన్నికల ప్రచార నేపథ్యంలో మరింత చులకనగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అనుచరులు వలంటీర్లపై పిర్యాదు చేయడంతో, ఎన్నికల సంఘం ఆంక్షలతో విసుగు చెంది రాజీనామా చేస్తున్నామంటూ చెప్పారు.

తనిఖీల్లో రూ.1.52 లక్షల నగదు స్వాధీనం



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

వీరవాసరం: ఎన్నికల్లో విధుల్లో భాగంగా వీరవాసరం మండల పరిధిలోని మత్స్యపురిలో నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో బుధవారం రూ.1,52,300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ సుశీల దేవి చెప్పారు. గ్రామానికి చెందిన జంగమ సతీష్ రూ.1,52,300 నగదు తీసుకుని వెళుతుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం గుర్తించి స్వాధీనం చేసుకుందన్నారు. పంచనామా నిర్వహించి నగదును జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రజలు రూ.50 వేలకు మించి నగదును వెంట తీసుకుని వెళ్లకూడదన్నారు. స్క్వాడ్‌లో మండల స్థాయి అధికారులు కే నాగేశ్వరరావు, వీరభద్రరావు, సురేష్, మూర్తి ఉన్నారు.

కాలువలో జారిపడి వ్యక్తి మృతి

భీమడోలు: గోదావరి కాలువలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు జారిపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. పోలసానిపల్లికి చెందిన దొలూరి శ్రీను (48) భీమడోలులో గ్యాస్ వెల్డింగ్ పని చేస్తూ జీవిస్తున్నాడు. ఈనెల 2వ తేదీ మధ్యాహ్నం జాతీయ రహదారి భీమడోలు శివాలయం వద్ద గల గోదావరి కాలువలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి పడి కాల్వలో మునిగిపోయాడు. పక్కనే ఉన్న గుర్రపు డెక్కలో కూరుకుపోయి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు మృతదేహాన్ని కాల్వ నుంచి బయటకు తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వై.సుధాకర్ తెలిపారు.



120 కుటుంబాల చేరిక

దువ్వలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి కారుమూరి

తణుకు టౌన్: తణుకు మండలం దువ్వ గ్రామంలో బుధవారం గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు శెనగన ఏడుకొండలు ఆధ్వర్యంలో 120 కుటుంబాలు రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ మంత్రి కారుమూరి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని చెప్పారు.

పోక్సో కేసు నమోదు

టి.నరసాపురం : బాలికకు మాయమాటలు చెప్పి ఇంటి నుంచి తీసుకువెళ్లిన నేరంపై ఒక యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై దుర్గా మహేశ్వరరావు బుధవారం చెప్పారు. ఆయన తెలిపిన వివరాలు ఉన్నాయి. మండలంలోని ముత్యాలమ్మపేటకు చెందిన ఓ బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు ఎం.సోమరాజు ప్రేమిస్తున్నానని వెంటబడేవాడన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 3న ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికకు మాయమాటలు చెప్పి ఇంటి నుంచి తీసుకువెళ్లి పోయాడన్నారు. బుధవారం బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

31-31-21, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. 94/2024

Between:

Indian Overseas Bank, rep. by its Senior Manager, Eluru Branch, Eluru District ...APPLICANT

AND

Mrs. Datla Parvathi and another ..Defendants

SUBSTITUTED SERVICE OF SUMMONS TO DEFENDANTS 1 AND 2 BY WAY OF PAPER PUBLICATION

To

1) **Mrs. Datla Parvathi, wife of Sri D. Venkata Naga Veerabhadra Raju**, D.No.27-17-55/1, Venkateswara Nilayam, Naidugari Building, A.S.R. Nagar, Bhimavaram - 534 202, West Godavari District **(DEFENDANT NO.1)**

2) **Datla Venkata Naga Veerabhadra Raju**, son of Subba Raju, D.No.27-17-55/1, Venkateswara Nilayam, Naidugari Building, A.S.R. Nagar, Bhimavaram - 534 202, West Godavari District **(DEFENDANT NO.2)**

1. WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file writen statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on **08.04.2024** to answer the claim.
2. You are directed to collect the application and its annexures on your appearance before the Tribunal.
3. If you intended to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader /Advocate duly instructed.
5. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 30th day of March, 2024

Signature of the Officer Authorized to issue summons

క్లుప్తంగా

మంత్రి కారుమూరి పరామర్శ



వైఎస్సార్ సీపీ కార్యకర్త ఎలీషా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు టౌన్: తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త యల్లమెల్లి ఎలీషా ఇంటీవల గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు పరామర్శించారు. బుధవారం వేల్పూరులోని ఎలీషా నివాసంలో ఎలీషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎలీషా కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వేల్పూరు గ్రామంలోని పలువురు నాయకులను మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, ఎంపీటీసీ చంద్రు శ్యామల, వార్డు సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.1,01,116 విరాళం



నిత్యాన్నదానానికి విరాళం అందిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం గునుపూడిలో వేంచేసియున్న పంచారామ క్షేత్రం సోమేశ్వర జనార్ధనస్వామి వార్ల నిత్య అన్నదాన ట్రస్టుకు గుడివాడకు చెందిన యామిజాల సాగర సుబ్బలక్ష్మి, యామిజాల లక్ష్మీ నారాయణ జ్ఞాపకార్థం రూ.1,01,116 విరాళంగా సమర్పించారని ఈఓ డి.రామకృష్ణంరాజు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన సీనియర్ నాయకుడు రవి



భీమవరంలో వైఎస్సార్ సీపీలో చేరిన రవికి పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్

భీమవరం: భీమవరంలోని 21వ వార్డుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు వస్త్రాల రవి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి వైఎస్సార్ సీపీ చక్కటి వేదికన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జంగం మాణిక్యాలరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, గుంటి ప్రభు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు



మాదివాడలోని మజ్జిగ చలివేంద్రం వద్ద దాహార్తి తీర్చుకుంటున్న విద్యార్థులు, ప్రజలు

ఆకివీడు : గ్రీష్మ తాపానికి ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. రోజురోజుకూ ఎండలు తీవ్రమవుతున్నాయి. ఉదయం నుండే భానుడు భగభగమంటుంటే ప్రజలు బయటకు రావడానికి బెంబేలెత్తిపోతున్నారు. పాఠశాలల వద్ద ప్రత్యేకంగా మంచినీటి సదుపాయం కల్పించారు. స్థానిక మాదివాడ రాధారంగా మిత్రమండలి ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంలో ఆర్టీసీ బస్‌స్టాండ్ దగ్గరలో ఉండటంతో ప్రయాణీకులు, పాదాచారులు, విద్యార్థులు దాహార్తిని తీర్చుకుంటున్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం

పెనుగొండ: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి బాధ్యతలు చేపడతారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్పష్టం చేశారు. బుధవారం తూర్పుపాలెంలోని కార్యాలయంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డితో కలసి పోడూరు మండల కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులుతో కలసి సమీక్ష నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులమత, వర్గాలు, పార్టీల కతీతంగా సంక్షేమాన్ని అందించామన్నారు. ప్రతి కుటుంబానికీ మంచి చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ సంక్షేమం అందించడంతో సీఎం జగన్ ధైర్యంగా మంచి జరిగితేనే ఓటు వేయండంటూ అడుగుతున్నారన్నారు. ప్రతి పక్ష నాయకులు మమ్మల్ని గెలిపించడంటూ ప్రాధేయపడుతున్నా ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, పార్టీ మండల కన్వీనరు పిల్లి నాగన్న, పోతుమూడి రామచంద్రరావు పాల్గొన్నారు.

పింఛన్ల కోసం పడిగాపులు



తాడేపల్లిగూడెం రూరల్: కుంచనపల్లి సచివాలయం వద్ద పింఛన్ల కోసం వేచి ఉన్న వృద్ధులు



తణుకు అర్బన్: మునిసిపల్ కార్యాలయంలోని సచివాలయంలో పింఛను కోసం వేచి ఉన్న పింఛనుదారులు



తణుకు అర్బన్: సచివాయం వద్ద క్యూలో నిలబడలేక కూర్చున్న వృద్ధురాలు

తాడేపల్లిగూడెం/తాడేపల్లిగూడెం (టీఓసీ)/తాడేపల్లిగూడెం రూరల్: నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీకి బుధవారం శ్రీకారం చుట్టారు. సచివాలయాల ఉద్యోగులు బ్యాంకుల నుంచి సొమ్ములను డ్రా చేసిన అనంతరం మధ్యాహ్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. తాడేపల్లిగూడెం మండలంలో కుంచనపల్లి, రామన్నగూడెం, అప్పారావుపేట గ్రామాల్లో సాయంత్రానికి సుమారు 600 మందికి వీటిని అందజేశారు. పెంటపాడు మండలంలో శివారు ప్రాంతాలు మినహా 20 సచివాలయాల పరిధిలో సుమారు వెయ్యి మంది వరకు పింఛన్లను అందించారు. తాడేపల్లిగూడెం పట్టణంలో 35 సచివాలయాల పరిధిలో 9457 మంది పింఛన్‌దారులు ఉండగా, సాయంత్రం ఏడు గంటల సమయానికి 4726 మందికి వీటిని అందజేశారు. ఎండ ఎక్కువగా ఉండటంతో సచివాలయాల వద్ద షామియానాలు , మంచినీరు వంటి సదుపాయాలు ఏర్పాటుచేశారు. వృద్ధులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



తాడేపల్లిగూడెం (టీఓసీ): దివ్యాంగురాలికి పింఛన్ ఇస్తున్న వెల్ఫేర్ సెక్రటరీ

తణుకులో..

తణుకు అర్బన్: పింఛన్ల కోసం బుధవారం సచివాలయాల వద్ద పింఛను లబ్ధిదారులు పడిగాపులు పడ్డారు. పింఛన్ల పంపిణీకి వలంటీర్లను అనుమతించ కూడదని టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపెడతూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాడు. దీంతో ఎన్నికలు ముగిసేవరకు వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకూడదని, సచివాలయాల వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. దీంతో సచివాయాల వద్ద వృద్ధులు, వికలాంగులు పింఛన్ కోసం పడిగాపులు పడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గత నాలుగేళ్లగా ఇంటి గడపలోనే వలంటీరు వ్యవస్థ ద్వారా పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు.. ప్రస్తుతం పాత రోజుల మాదిరిగా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి పింఛను తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. సచివాలయాల వద్ద భారీ క్యూ ఉండడంతో నిలబడలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అధికారంలో ఉన్నంతవరకు ఇంటి గుమ్మంలోకే పింఛను వచ్చిందని.. చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరించడంతో మాకు తిప్పలు తప్పడంలేదంటూ వాపోయారు.



తాడేపల్లిగూడెం: పట్టణంలో లబ్ధిదారుని ఫొటో తీసుకుంటున్న వెల్ఫేర్ సెక్రటరీ



తణుకు అర్బన్: 4వ వార్డు ఉండ్రాజవరం జంక్షన్‌లోని సచివాలయం వద్ద పరిస్థితి ఇలా

ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



దువ్వలో ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విమర్శ

తణుకు టౌన్: టీడీపీ అధినేత చంద్రబాబు దోచుకోవడం, పంచుకోవడం నీతిని గ్రామస్థాయిలో కార్యకర్తలు కూడా పాటించి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం రాత్రి తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం, పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో మండలంలోని ముద్దాపురం, తేతలి, కొమరవరం సొసైటీలలో అప్పటి పాలకవర్గాలు అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. వాటితో పాటు డ్వాక్రా మహిళలు పొదుపు చేసుకున్న సొమ్ములను డ్వాక్రా యానిమేటర్లుగా ఉన్న టీడీపీ కార్యకర్తలు ముద్దాపురంలో రూ.17 లక్షలు, దువ్వలో రూ.26 లక్షలను దోచుకున్నారని వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా అవినీతికి పాల్పడకుండా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను వలంటీర్ల ద్వారా గడప వద్దకే అందజేస్తున్నామని చెప్పారు. మాయల ఫకీరు మాదిరిగా చంద్రబాబు రాష్ట్ర ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. పింఛన్ల పంపిణీలో వలంటీర్లను దూరం చేయడం ద్వారా వృద్ధులను ఉసురు పెట్టారన్నారు. ఎండల్లో వృద్ధులు, వికలాంగులను ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు పైశాచిక ఆనందం అనుభవిస్తున్నారని ధ్వజమెత్తారు. గత టీడీపీ హయంలో దువ్వ గ్రామంలో రూ. 31 కోట్ల 21 లక్షల అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారని, అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.118 కోట్ల అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించామని చెప్పారు. అదే ఆరిమిల్లి రాధాకృష్ణ స్వగ్రామం వేల్పూరులో తన పాలనలో సొంత గ్రామానికి రూ.36 కోట్ల 14 లక్షల విలువైన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.156 కోట్ల 50 లక్షల విలువైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, ఎంపీపీ రుద్ర ధనరాజు, గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, ఉప సర్పంచ్ వీరబాబు, సొసైటీ అధ్యక్షుడు జేకే రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల కృష్ణ, రైతు విభాగం మండల అధ్యక్షుడు దండు వెంకట కృష్ణంరాజు, ఎంపీటీసీ టీ శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పట్టెంపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని పట్టెంపాలెం గ్రామంలో గురువారం ఉదయం 10.30 గంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్టు మండల వ్యవసాయాధికారి ఆర్‌ఎస్. ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆర్బీకేలో గోనె సంచులు, పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా, సబ్ డివిజన్ అధికారులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు.

క్రైస్తవ సమాజానికి సీఎం జగన్‌తోనే మేలు

పాలకొల్లు అర్బన్: క్రైస్తవ సమాజానికి ఎంతో మేలు చేసిన సీఎం జగన్‌తో పాటు పాస్టర్ల నిత్య ప్రార్థనలో తన విజయానికి ప్రార్థించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాలలో పాస్టర్ బి.ఇశ్రాయేలు చర్చి ఆవరణలో బుధవారం జరిగిన ది పాలకొల్లు పట్టణ, మండల పాస్టర్ల ప్రత్యేక సమావేశంలో గుడాల గోపి పాల్గొని ప్రత్యేకంగా ప్రార్థన చేయించుకున్నారు. పాలకొల్లులో క్రైస్తవుల సమస్యలు తనకు పూర్తిగా అవగాహన ఉందన్నారు. ముందుగా పాస్టర్ల సమావేశంలో పలు తీర్మానాలు చేసుకున్నారు.

అత్తిలిలో 50 మంది వలంటీర్ల రాజీనామా



అత్తిలిలో వలంటీర్ కొలువులకు రాజీనామా చేసిన వలంటీర్‌లు

అత్తిలి: ప్రజలకు సేవ చేస్తున్న తమపట్ల ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అత్తిలి గ్రామానికి చెందిన 50 మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. అత్తిలి గ్రామంలోని నాలుగు సచివాలయాల పరిధిలోని 50 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ పీహెచ్ శ్రీనివాసబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజలకు సేవచేసే అవకాశం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కల్పించారని, అయితే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీలవారు తమను ఉగ్రవాదులుగా పోల్చడాన్ని తట్టుకోలేక ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీ ఠంచన్‌గా తెల్లవారుజామునే లబ్ధిదారుల గడపవద్దకే వెళ్లి వారికి పింఛన్ సొమ్ము అందించి వారి ముఖంలో చిరునవ్వు చూసేవారమని, వారు కూడా తమను సొంత బిడ్డల కంటే మిన్నగా చూసేవారని పేర్కొన్నారు. నేడు టీడీపీ అధినేత చంద్రబాబు చేస్తున్న దుర్మార్గపు రాజకీయాలకు పింఛన్‌దారులు సచివాయల వద్ద పడిగాపులు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీంతో తమ మనస్సు చలించి వలంటీర్ కొలువులకు స్వచ్ఛందంగా రాజీనామా చేశామని వెల్లడించారు.

జగన్ హయాంలోనే ప్రజలకు మేలు



బూత్ కన్వీనర్లతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి

ఉండి: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే మేలు జరిగిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకురాలు, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారం గ్రామ సర్పంచ్ సూరవరపు కనకదుర్గ ఇంటివద్ద మండలంలోని 54 పోలింగ్ బూత్‌ల కన్వీనర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి కుటుంబానికీ రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లు వేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబు పాలనకు జగనన్న పాలనకు ఉన్నతేడాను, జగనన్న పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలను మోసగించేందుకు ప్రతిపక్షాలు గుంపుగా వస్తున్నాయని, వారి దుర్బుద్ధిని గమనించాలని కోరారు. చంద్రబాబు, పవన్ వంటి నాయకులు అధికార దాహంతో మాత్రమే వస్తున్నారని తెలిపారు. ఉండిలో వైఎస్సార్ సీపీ జెండాను రెపరెపలాడించి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నార్పీ అగ్రహారం సర్పంచ్ సూరవరపు కనకదుర్గ భర్త జిల్లా బీసీ సంఘ కార్య నిర్వాహక అధ్యక్షుడు వెంకటాచార్యులు స్వయంగా చెక్కతో తయారు చేసిన ఫ్యాన్ గుర్తులను శ్రీలక్ష్మి ఆవిష్కరించారు.

క్రైస్తవుల మనోభావాలను కించపర్చడం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌ఎఫ్‌సీఐ జిల్లా కార్యవర్గం

భీమవరం: క్రైస్తవులపై భజరంగ్‌దళ్ చేస్తున్న ప్రచారం దారుణమని ఎఫ్‌ఎఫ్‌సీఐ జిల్లా కార్యవర్గం ఆవేదన వ్యక్తం చేసింది. బుధవారం భీమవరంలో ఎఫ్‌ఎఫ్‌సీఐ జాతీయ అధ్యక్షుడు పుట్టా పీటర్, జిల్లా అధ్యక్షుడు స్టాన్లీ థామస్ మాట్లాడారు. భజరంగ్‌దళ్ కొద్ది రోజులుగా క్రైస్తవ మత విశ్వాసాలకు ప్రతీక అయిన బాప్తీజం ఫొటోలతో క్రైస్తవ మనోభావాలను కించపరిచే విధంగా చేస్తున్న ట్రోలింగ్‌లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో చేస్తున్న మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలను తక్షణం తొలగించి క్రైస్తవులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భజరంగ్ దళ్ చేస్తున్న దుష్ప్రచారంపై కలెక్టర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. జె.ఐజక్ పాల్, వై.రాజు తదితరులు పాల్గొన్నారు.

బధిర పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం: భీమవరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ జె లక్ష్మీనర్సమ్మ బుధవారం చెప్పారు. పట్టణంలోని బలుసుమూడి కుమ్మర్లవీధిలో నిర్వహిస్తున్న బధిర బాల, బాలికలు రానున్న విద్యాసంవత్సరంలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధనతోపాటు నోటు, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాం, ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తారన్నారు. 6 నుంచి 13 ఏళ్ల వయస్సున్న వినికిడి లోపం కలిగిన బాల, బాలికలు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ నంబర్లు: 94922 63791, 77026 67973 సంప్రదించాలని కోరారు.

నిర్భయంగా ఓటేయండి



దుంపగడపలో ఓటర్ల అవగాహన ర్యాలీ

ఆకివీడు : ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ జి.కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. ఆకివీడు మండలం దుంపగడప గ్రామంలోని వీవీగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన ఓటర్ల అవగాహనా సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కు వినియోగంలో రాజకీయ ఒత్తిడి, ప్రలోభాలకూ తల వంచవద్దని సూచించారు. ఓటు విలువ, ఓటు నియమాలను వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఉపయోగించే విధానాన్ని తెలియజేశారు. జిల్లా స్వీప్ నోడల్ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కు నిబద్ధతతో వినియోగించుకొని, మంచి నాయకుల్ని ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.సుజాత, సప్ప శ్రీనివాస్, చరణ్, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

శృంగవృక్షంలో పీవీఎల్ ఎన్నికల ప్రచారం



శృంగవృక్షంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్, సర్పంచ్ సూరిబాబు

పాలకోడేరు: ప్రతినెలా ఒకటో తేదీన అవ్వాతాతలకు ఇంటికీ పట్టుకొచ్చి ఇచ్చే పింఛన్ సొమ్మును టీడీపీ, జనసేన కుట్రల వల్ల ఇవ్వలేక పోతున్నామని, తలుచుకుంటే గుండె చెరువు అవుతోందని వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం ఆయన శృంగవృక్షం చినపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ జగనన్న నెరవేర్చారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

తల్లి, కుమారుడి అదృశ్యంపై కేసు నమోదు

భీమవరం: భీమవరం టుటౌన్ ఏరియాకు చెందిన తల్లి, ఆమె కుమారుడి కన్పించడం లేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టుటౌన్ ఏఎస్సై పి సూర్యనారాయణ బుధవారం చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.భార్యాభర్తల మధ్య వివాదం కారణంగా తన కుమార్తె బి పూర్ణిమ, ఆమె కుమారుడు సత్యకార్తీక్ ఈనెల 2వ తేదీ నుంచి కన్పించడం లేదని పూర్ణిమ తండ్రి జి. రాధాకృష్ణ పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై చెప్పారు.